# కళామూర్తి

ఎస్. వి. జోగారావు రచన

కళకోసం పుట్టాను, కళకోసం పెరిగాను, కళకోసం స్వార్థత్యాగం చేయడానికి సంసిద్ధుడనై వున్నాను. కళా దేవతకు బ్రహ్మరథం పట్టడానికి బద్ధకంకణం కట్టుకున్నాను. కళే సంఘసంస్కృతి విశేషం, కళే నిష్కళంక జాతీయ జీవనానికి తోడు నీడ, కళే లోకకల్యాణం. కళాకైంకర్యం కర్తవ్యమని గుర్తించలేని యీ గుడ్డిసంఘం ...స్వధర్మాన్ని నిర్వర్తించ లేని యీ స్వార్థ సంఘం, పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలో ప్రాకులాడుతూన్న యీ పాడు సంఘం..చాదస్తం చెల్లయ్యలతో చెలగాట మాడే యీ చెడుసంఘం...అమాయిక జీవితాల ఆర్భాటాన్ని ఆలించలేని యీ మొరటుసంఘం...నావంటి కళాపిపాసువుల ఆక్రందనాన్ని పెడచెవిబెట్టే యీ దౌర్భాగ్య సంఘం...మా కళాజీవుల జానెడు పొట్టకూటికే జీవనోపాధి కల్పించలేక పోయిందా? సరే...నా పాదతాడనంలో నృత్యభంగిమల తాదాత్మ్యంతో తాండవించే నాట్యకళా, నా చేతివ్రేళ్ళతో చిందుత్రొక్కే చిత్రకళా, నా కలంలో కదనుత్రొక్కే కవితాకళా, నా భుజస్కంధాల్లో బూజుపట్టే శిల్పకళా, నా కంఠసీమలో క్రాలే గానకళా అన్నీ సజీవాలై వుండగా నిర్జీవాలుగా భావించే సంఘ నిర్లక్ష్యంకి జంకుతానా? ఆకలిమంటలతో మలమలమాడి మగ్గిపోతాను కాని నా కళలో వుండే ఉద్వేగమూ, ఉద్రేకమూ, ఉత్తేజమూ, ఉత్సాహమూ యెప్పటికైనా సంఘంలో నూతనాదర్శమూ, చైతన్యమూ కలిగించలేక పోతాయా? ఎప్పుడో ఒకప్పుడు మా శుష్కనివాదాలు నగ్నసత్యాలు కావా? పాడు సంఘశ్రపాపం బద్ధలై పోదా? సంఘంకొరకు కాకపోతే కళ కళకొరకే ననుకుంటాను'' అంటాడు విచిత్ర కళామూర్తి.

* * *

మా మూర్తిలో కళాసర్వస్వం మూర్తీభవించివుంది. అతడు కవి, చిత్రకారుడూ, గాయకుడూను.

అయితే ఫలితం? నిలువడానికి నీడలేని నిరుపేద. కారణం?...సంఘనిర్లక్ష్యం.

దాన్ని లక్ష్యంచేయకుండా తన కళాప్రతిమకు జీవంపోసి, కళలను పురస్కరించుకొని, చిత్రాలు వ్రాసి, కావ్యసృష్టిచేసి, జాతీయతనూ, సంఘాన్నీ, కళనూ శాశ్వతయశస్సులలో ప్రణయగీతికాలాపం చేసు

కుంటూ కాలక్షేపం చేసేవాడు. కళకు ప్రజల యిత్తోధిక పారితోషికమే అలంకార మంటాడు కాని కళావిక్రయానికి ఒప్పడు. అతడు జాతీయతలో కళాభివృద్ధికి స్వతంత్ర తాభినివేశంతో ఖద్దరుకట్టి, కాంగ్రెసు జండా పట్టి వందేమాతరమన్న రోజుల్లో కళానిలయమైన ఆయన చేతులకి కరదండాలు తగిలించింది పారతంత్ర్య పిశాచం. దాంతో ఆ కళామూర్తి నిష్కళంక జీవితంకి కారాగృహమే శరణ్యమైంది. అదే అతని జీవితంకి విషాదాంత నాటికాంకమైంది.

అతని కళ ఏవిధంగా సంఘాభ్యుదయానికి కారణమైంది?

అతని కళ కళకొరకా? సంఘం కొరకా?...

---

రాజకీయాల్లో పట్టభద్రుడైన కొడుకును తండ్రి "మంత్రివర్గం చేసేపని యేమిటిరా" అని ప్రశ్నించాడు. కొడుకు "బాధలతో నిండివారికి సుఖాన్ని కలుగజెయ్యడం, సుఖంగావున్నవాళ్ళకి కష్టాలు కలిగించడం" అని జవాబిచ్చాడు.

రాజ్, ఎస్. ఇ. ఎ. సి.





నేషనల్ ఫ్లవర్ డస్ట్

చిరకాలం పరిమళాన్ని నిలుపగల మధుర సువాసన ద్రవ్యం

మన మాతృభూమి. భారతదేశంలో లభ్యమయ్యే సుగంధద్రవ్యాలతో తయారుచెయ్యబడినది. ఈ 'నేషనల్ ఫ్లవర్ డస్ట్' కొన్ని పాకెట్లుకొని, డ్రాయర్లలోను, బీరువాలలోను, పెట్టెలలోను వుంచండి. దుస్తులను చిమ్మటలు తినివేయకుండా, బూజుపట్టకుండా కాపాడుతుంది. శయ్యాగృహాలలో-మందిరాలలో-రైళ్ళలో ప్రయాణంచేస్తున్నపుడు- ఖండాంతర పర్యటన జరుపుతున్నపుడు దీనిని దగ్గరవుంచుకొంటే నవోత్సాహాన్ని ఇస్తూవుంటుంది. అందరూ ఉపయోగించదగినది.

హెచ్చరిక { 'నేషనల్ ఫ్లవర్ డస్ట్' వాసన చెడకుండా ఒక ప్రత్యేకమైన కాగితముతో చెయ్యబడిన ఈ కాగితపు సంచీలను చించివేయకండి.

ఎం. ఖాదర్ సాహెబ్ అండు సన్స్,

మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమర్స్ :: మధుర.

మద్రాసు స్టాకిస్టులు:

రవి & కో., 53, బందరు వీధి, జి. టి., మద్రాసు.